విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 20, జూన్ 2025

రుద్రవరం ఏడిగా సుభాని బాష

విశాలాంధ్ర - రుద్రవరం: మండల కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ ఏడిగా గురువారం సుభాని బాష బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇక్కడ ఏడిగా విధులు నిర్వహిస్తున్న గిడ్డయ్య కర్నూలు జిల్లా కేంద్రానికి బదిలీ కాగా, కర్నూలు జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సుభాని బాషను సంబంధిత ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో గురువారం ఆయన బాధ్యతలను చేపట్టారు.

ఆలయ అభివృద్ధికి దివ్యాంగుడి విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె: యాగంటి ఆలయ అభివృద్ధికి ఓ దివ్యాంగుడు రూ.10 వేల విరాళం అంద జేసి తన భక్తిని చాటుకున్నాడు. మండల పరిధిలోని యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానవం నందు బిక్షాటన చేస్తూ జీవనము సాగిస్తూన దివ్యాంగుడైన సీహెచ్ వెంకటరామయ్య ఉమామహేశ్వర స్వామి మీద ఉన్న భక్తితో దేవస్థానమునం నందు అభివృద్ధి కొరకు రూ.10,016 లను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి.ఇందిరా రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి చైర్మన్ బండి మౌలేశ్వర్ రెడ్డికి అందజేయడం జరిగినది. ముందుగా బీసీ ఇందిరా రెడ్డి ఆలయం చేరుకోగానే ఆలయ సిబ్బంది అర్చకులు బిసి ఇందిరా రెడ్డికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెదుదుల మహేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ బండి మౌలిశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు నారాయణరెడ్డి, సంకేశ్వర్ రెడ్డి, బీసీ మదన్ భూపాల్ రెడ్డి ఆలయ కమిటీ నెంబర్ రామ శేఖర్, ఆలయ సిబ్బంది రమేష్ పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన పిట్టల కిషోర్ కుమార్, లక్ష్మీ అన్నదానానికి రూ.10,116 చందాను, వారి కుమారుడు పిట్టల రజనీష్ కుమార్ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.1,00,016 చందాను డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ వి.వి.కుమార్ రెడ్డి సమ క్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

ముగ్గురు విద్యార్థులతో బడి

విశాలాంధ్ర - రుద్రవరం: మండల పరిధిలోని పందిర్లపల్లిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు పిల్లలతో బడిని నిర్వహించారు. గ్రామం లో కొన్ని సంవత్సరాలుగా ప్రాథమిక పాఠ శాల కొనసాగుతుంది. ప్రస్తుతం ఈ ఏడాది బడిలో కేవలం 6 గురు విద్యార్థులు మాత్రమే చేరారు. రోజురోజుకు ముగ్గురు పిల్లలకే బడి పరిమితమైంది. సంబంధిత అధికారులు చొరవ చూపి, గ్రామంలోని పేద విద్యార్థులను పాఠశాలలో చేర్పించి, అక్షరాస్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రహదారి రవాణా భద్రత అవగాహన

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణ పరిధిలోని స్థానిక సెయింట్ జోసఫ్ స్కూల్ ప్రాంగణంలో గురువారం రహదారి రవాణా భద్రతపై అవగా హన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు గీత ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టిఓ జిటి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత పాటించాల్సిన నియమ, నిబంధనలు ఉల్లంఘన వల్ల ఏర్పడే ప్రమాదాలు, హెల్మెట్ వాడకం, ట్రాఫిక్ సిగ్నల్స్ వంటి విషయాలపై విద్యార్థులకు తెలిపారు. ఎంవి ఐ.ప్రదీప్ రెడ్డి, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రిన్సిపల్ గీత సిస్టర్, రోజా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో రెండో విడత ప్రవేశములకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో రెండో విడత ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఐటిఐలో చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు జూన్ 19 నుండి జూలై 15 వరకు ఐటిఐ.ఎపి.జిఓవి.ఇన్ అను వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు జూన్ 19 నుండి జూలై 17, మధ్యాహ్నం 01:00 గంటల్లోపు నంద్యాల ప్రభుత్వ ఐటిఐ నందు తమ సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు జూలై 21వ తేది నంద్యాల ప్రభుత్వ ఐటిఐలో జరిగే కౌన్సిలింగ్‌కు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో హజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - నంద్యాల : కరోనా సంద ర్భంగా రద్ద యిన రైళ్ళను పునరుద్దరించా లని బేతంచెర్ల మండల కార్య దర్శి భార్గవ్ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు కోదండ రాముడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమ స్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బేతంచర్ల మీదుగా వెళ్లే అన్ని రైళ్ళను ఆపారని, కరోనా తరువాత ఏ ఒక్క ఎక్స్ ప్రెస్ రైలు ఆగకపోవడంతో బేతంచెర్ల ప్రజలు, ప్రయాణికులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే రద్దు చేసిన రైళ్లను పునరుద్దరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - డోన్ రూరల్: పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం జరిగిన వాడి, వేడిగా జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ అవినీతి అధికారులపై వివిధ పార్టీల కౌన్సిలర్లు మూకుమ్మడిగా దండెత్తారు. టిడిపి వైస్ చైర్మన్ హరికిషన్, వైసిపి కౌన్సిలర్, సిపిఐకి చెందిన సుంకయ్య, కమిషనర్ ప్రసాద్ గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి శబరీష్ తీరుపై మండిపడ్డారు. కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందకుండా అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని తెలిపారు. పట్టణంలో కూరగాయల మార్కెట్ సమీపంలో మరియు జాడీల ఫ్యాక్టరీ దగ్గర, అనుమతి లేని బంకులను భారీ మొత్తంలో లంచాలను తీసుకొని కమిషనర్ , టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తూన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు చైర్మన్ రాజేశ్ స్పందిస్తూ తక్షణమే అనుమతి లేని బంకులను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఇంటి స్థలాలు ఇచ్చే వరకు పోరాటం ఆగదు : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పట్టణంలోని ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు వచ్చే వరకు పోరాటం ఆగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ప్రకటించారు. సిపిఐ పట్టణ శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శుల సమావేశం సాయిబాబా నగర్‌లోని స్వామిరెడ్డి భవన్‌లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ నేతృత్వంలో భూమని శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ పట్టణంలోని వార్డులలో పేదలు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ముఖ్యంగా అద్దె ఇళ్లలో ఉంటూ బాడుగలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అద్దె ఇళ్లల్లో రెండు మూడు కుటుంబాలు నివసిస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నాలుగు దపాలుగా సిపిఐ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో సచివాలయాల దగ్గర, ఎమ్మార్వో కార్యాలయాల దగ్గర అర్జీదారులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమా వేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి, మహిళా నాయకులు బీబీ, సరస్వతి, నారాయణమ్మ, పట్టణ సిపిఐ శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు ఎం.హబీబ్ బేగ్, సాల మద్దిలేటి, మద్దయ్య, సుబ్బరాయుడు, షేక్ష, దానం సిద్ధిక్, శీను, దస్తగిరి, చాంద్బాషా, ఓబులేసు, రమేష్, అబ్దుల్లా, మాబాష తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పోరాట వేదిక సీపీఐ

విశాలాంధ్ర -ఆత్మకూరు రూరల్: నిత్యం ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ ప్రజా పోరాటాల వేదికగా సీపీఐ కొనసాగుతుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీపతిరావుపేటలో నూతన సిపిఐ శాఖ సమావేశం తాలూకా కార్యదర్శి ప్రతాప్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్నలు మాట్లా డుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో నిత్యం పేదలకు ఇల్లా స్థలాలు, ఇల్లు రేషన్ కార్డు తదితర వాటిని అందించాలనే నినాదంతో భవిష్యత్ పోరాటాలకు సిపిఐ సిద్ధపడుతుం దన్నారు. శ్రీపతిరావుపేటలో ఉన్న గ్రామ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు ముర్తుజాబీ, సిపిఐ నాయకులు శివ నారాయణ, పాములపాడు మండల కార్యదర్శి వెంకట శివుడు తదితరులు పాల్గొన్నారు. గ్రామ శాఖ నూతన ఎన్నిక నూతన కమిటీ కార్యదర్శిగా దాసును ఎన్నుకున్నారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: శ్రీ చైతన్య విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ అన్నారు. పాఠశాల లోనే పాఠ్య పుస్తకాలను అమ్మడం నేరమని ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం శాంతి యుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేయడం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ నాయకులు ధ్వజమేత్తారు. దాడిని ఖండిస్తూ నంద్యాల పట్టణంలో శ్రీనివాస్ సెంటర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డీఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఉండే శ్రీ చైతన్య విద్యాసంస్థలో యాజమాన్యం బహిరంగంగా పాఠశాల పుస్తకాలు అమ్ముతూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నా రన్నారు. విజయవాడలో శాంతియు తంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులపై శ్రీ చైతన్య యాజ మాన్యం పోలీసులతో దాడి చేయిం చడం పిరికిపంద చర్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అరకొర సౌకర్యా లతో, రకరకాల కోర్సుల పేర్లతో లక్షలకు లక్షలు ఫీజులు కట్టించు కుంటూ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్న శ్రీ చైతన్య విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని విద్యాశాఖ అధికారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శశిధర్ రెడ్డి, ధనుష్, అస్లాం, మల్లి, రోహిత్, విష్ణు, అరుణ్, వెంకీ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - డోన్ : ఆదోని మండలం ధానా పురంలో దళిత సర్పంచును అవమానించిన ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డీహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆదోని మండలం పరిధిలోని దనాపురం గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటూ వీధుల్లో తిరుగుతూ నడి వీధిలో గుడి కట్టమీద జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్‌ను అవమానించడం బాధాకరమన్నారు. ఆ సభ దగ్గర ఎమ్మెల్యే పార్థసారథి సభను ప్రారంభించి మాట్లాడే మధ్యలో గ్రామ సర్పంచ్‌ను పిలవడమనేదే ఏమి ఆయన క్రిస్టియనా అనిఅవమానించడం అన్నారు. వేదికపైనే సర్పంచ్ కుల ప్రస్తావన చేస్తూ ఎస్సీ కాబట్టి వేదికపైకి రాదు అని టిడిపి పార్టీ రాష్ట్ర నాయకురాలు గుడిసె కృష్ణమ్మ రాఇక్కడ కింద నిలబడు అనిచెప్పడం, దానికి ఎలాంటి రియాక్షన్ లేకుండానే ఎమ్మెల్యే మిన్నకుం డటం వివక్షను ప్రోత్సహించడం తప్ప వేరే కాదన్నారు. దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చినా పైకి పిలవకుండా కిందే నిలబెట్టి మాట్లాడడం అంటరానితనాన్ని అక్షరాల పాటించిన దానికి సంకేతం అన్నారు. సంవత్సర పాలనలో ఏం సాధిం చారో తెలియదు కానీ, రాజ్యాంగ హక్కులను గౌరవించి, సాటి మనిషిని మనిషిగా చూడటాన్ని నేర్చుకోవాలని హితువుపలికారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు అబ్బాస్, కుమార్, మధు, పాల్గొన్నారు.

దళిత సర్పంచ్‌ను అవమానించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా: ఆదోని మండలంలోని దానాపురం గ్రామ దళిత సర్పంచ్‌ను అవమానించిన ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకులు గుడిసే కృష్ణమ్మపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాజ్యాంగ హక్కులను కాలరస్తూ దళితు లను అవమానం చేయడం బాధాకరమణి తక్షణమే వారిపై కేస్ నమోదు చేయాలని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు డిమాండ్ చేశారు. గురువారం జూపాడు బంగ్లాలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆదోని మండలం పరిధిలోని దనాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటూ వీధుల్లో తిరుగుతూ నడి వీధిలో గుడి దగ్గర జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ ను అవమానించడం బాధాకరమన్నారు. ఆదోని ఎమ్మెల్యే రోజువారీగా గట్టిగా మాట్లాడే వట్టి మాటలను కట్టిపెట్టి, ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంటరాని తనాన్ని అంతమొందించా లన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, మక్బుల్ బాష, స్వాములు పాల్గొన్నారు.

డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత మృతి

విశాలాంధ్ర - డోన్: డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత మృతి చెందింది. ప్యాపీలి మండలం జల దుర్గం గ్రామనికి చెందిన మహి అనే యువతికి వెల్దుర్తి మండలం రామళ్ళ కోటకు పరశురామ్‌తో వివాహమైంది. మొదటి కాన్పులో పాపం ఉండగా, రెండో కాన్పుకోసం సోమవారం డోన్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అక్కడ ఉన్న గైనకాలైజిస్ట్ మంగళవారం సిజెరియన్ చేసింది. గురువారం ఒక్కసారిగా మహి తీవ్ర అస్వస్థకు గురైంది. డాక్టర్ల నిర్లక్ష్యమే మృతికి కారణమని బంధువులు ఆందోళనకు దిగారు. ఆమెకు గుండె పోటు గురికావడంతోనే మృతి చెందిందని డాక్టర్లు బంధువులు తెలిపారు. ఆచినప్పటికి డాక్టర్ల నిర్లక్ష్యమని బంధువులు ఆందోళన చేయడంతో పట్టణ సీఐ ఇంతియాజ్ బాష అక్కడికి చేరుకొని మృతిరాలి బంధువులతో మాట్లాడారు. ఏమైనా అనుమానాలుంటే డాక్టర్లపై ఫిర్యాదు ఇవ్వాలని, పోస్ట్ మార్టం నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటాని, అంతేకాని విధులకు ఆటంకం కలిగించొద్దని చెప్పడంతోఆందోళన విరమించి, మృతి దేహాన్ని సొంతగ్రామానికి తీసుకెళ్లారు. అయితే సంవత్సరం పాప, పుట్టిన పాప చూసి మృతిరాలి భర్త పరుశురాం, బంధువులు రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

సంస్థాగత ఎన్నికలపై నాయకులతో సమావేశం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : త్వరలో జరగనున్న సంస్థాగత ఎన్నికలపై ఆరు మండలాల కన్వీనర్లు, టీడీపీ ముఖ్య నాయ కులతో సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ స్వగృహం లో గురు వారం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో టిడిపి నియో జకవర్గ అబ్జర్వర్ నరసింహులు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు, మండల కమిటీలు, అనుబంధ కమిటీలపై చర్చించడం జరిగింది. వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ జేమ్స్, ఆంధ్రప్రదేశ్ తెలుగు రైతు సంఘం స్పోక్ పర్సన్ రాంగోపాల్ రెడ్డి, స్టేట్ లీగల్ సెల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ శ్రీనివాస్, పార్లమెంట్ బీసీ సెల్ ప్రెసిడెంట్ మల్లికార్జున, షేక్షావలి, అబ్జర్వర్ బురాను ద్దీన్, ఉయ్యాలవాడ మండల అబ్జర్వర్ బత్తుల వెంకట ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

నల్లమల లోగిళ్లలో యోగ ఆసనాలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని నల్ల మల అడవిలో గల పచ్చర్ల గ్రామంలో జిల్లా, మండల గ్రామ స్థాయి అధికారులు, విద్యార్థులు యోగ ఆస నాలు ఈ సందర్భంగా పలువురు యోగా మాస్టర్లు మాట్లాడుతూ బాల బాలిక లకు యోగ ఆసనాలు అవలంబించడం వల్ల జ్ఞాపకశక్తి వృద్ధి చెంది మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యలో పోటీ తత్వం పెరిగి విద్యార్థులలో ఒత్తిడి పెరుగుతుందన్నారు. ఎంపీడీవో సి.శివ మల్లేశ్వరప్ప, తహసీల్దార్ విజయ డిప్యూటీ తహసీల్దార్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

మరోసారి టీడీపీ మండల అధ్యక్షుడిగా మూలే

- పదేళ్లుగా కొనసాగుతూ తనదైన శైలిలో గుర్తింపు
- నిరాశ చెందిన పలువురు ఆశావాహులు
- గత ఎన్నికల్లో మొదటిసారిగా బీసీకి మెజార్టీ అందించిన మండలం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: బనగానపల్లి నియోజక వర్గంలో కొలిమిగుండ్ల మండలానికి సిమెంట్ పరిశ్రమల హబ్‌గా ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు నేతలు మండ లంపై ప్రత్యేక దృష్టి సారించి తమదైన శైలిలో రాజకీయాలను కొనసాగి స్తుంటారు. నియోజవర్గం లోని కీలకమైన మండలంగా ఉండ డంతో రాజకీయ పదవులకు తీవ్ర పోటీ ఉంటుంది. అధికార పార్టీగా ఉన్న టిడిపిలో ఎలాంటి పోటీ ఉంటుందో చెప్పనవసరం లేదు. టిడిపి మండల అధ్యక్షునిగా కొనసా గుతున్న మూలే రామేశ్వర్ రెడ్డిని మారుస్తా రన్న ప్రచారం ఇటీవల మండలంలో జోరుగా కొనసాగింది. మూలే పదేళ్లుగా పదవిలో కొనసా గుతుండడంతో ప్రమోషన్ కల్పించి జిల్లా లేదా రాష్ట్ర స్థాయికి పంపిస్తారని కూడ ప్రచారం జరిగింది. రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అండదండలతో అధిష్టానం కోవెల కుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మూలే ను నియమించనున్నారన్న వార్త చక్కర్లు కొట్టింది. టిడిపి ఆవిర్భావం నుండి కొలిమిగుండ్ల మండలం ఆ పార్టీకి కంచుకోటగా ఉన్న వైసిపి ఆవిర్భావం తర్వాత టిడిపి కోలుకోలేని విధంగా దెబ్బతిన్నది. స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల్లో గాని వైసిపికి మండల ప్రజలు పట్టం కట్టిన 2024 సాధా రణ ఎన్నికల్లో మాత్రం వైసిపికి గట్టి ఎదురు దెబ్బ తగిలి బనగాన పల్లి టీడీపీ ఎమ్మెల్యే,మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి మండలం నుండి2500 ఓట్ల మెజార్టీ లభించింది. మండలంలో మొదటి సారిగా టిడిపికి మెజార్టీ తీసుకురావడంలో మూలే రామేశ్వర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఎన్నికలకు ముందు వైసీపీలోని ఆయా గ్రామ అసంతృప్తి నాయ కులను గుర్తించి టిడిపిలోకి చేర్చుకుని మండలంలో మెజార్టీని సాధించారు. మంత్రి బిసి ఆశీస్సులతో వైసిపి కంచుకోటైన కొలిమిగుండ్ల మండలంలో తన దైన శైలిలో చక్రం తిప్పి టిడిపి అభివృద్ధికి గట్టి పునా దులు వేశారు. టిడిపి అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్న మూలే రామేశ్వర్ రెడ్డిని మరోసారి టిడిపి మండల అధ్యక్షునిగా పట్టం కట్టినట్లు నాయకులు చర్చించుకుంటున్నారు. మండలంలోని టిడిపి కొంద రు నాయకులు మండల అధ్యక్ష పదవిని పొందేం దుకు వివిధ మార్గాలలో ప్రయత్నాలు చేసినప్పటికీ విఫలమైనట్లు చర్చించుకుంటున్నారు. కనకాద్రి పల్లి, ఇటిక్యాల,అంకిరెడ్డి పల్లి, గోరుమానుపల్లి, పెట్నికోట, బెలుం గ్రామాలకు చెందిన నాయకులలో ఎవరికో ఒకరికి టిడిపి మండల అధ్యక్ష పదవి లభిస్తుందన్న విస్తృత ప్రచారం జరిగిన చివరికి మరోసారి మూలే రామేశ్వర రెడ్డి వైపే మంత్రి బిసి మొగ్గు చూపినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలి

విశాలంధ - బనగానపల్లె: ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను బోధించాలని మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు జరగ్గా మంగళవారం పేటలో ఉన్న బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్‌కు నూతన ఉపాధ్యాయులు బదిలీపై రావడంతో ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఉపాధ్యాయుల బృందం బిసి రాజారెడ్డి కార్యాలయంలో పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ మేరకు బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని వాటిని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

రోడ్డుప్రమాదంలో డీఐపీఆర్ సిబ్బంది బి.నాగరాజు మృతి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: మిడుతూరు మండలం రోళ్ల పాడు మలుపు వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమా దంలో నంద్యాల జిల్లా సమా చార పౌర సంబంధాల శాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి.నాగరాజు హఠాన్మరణం చెందారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నంది కొట్కూరు తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. డిఐపిఆర్ఓ కార్యాల యపు సిబ్బంది నాగరాజు మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

విత్తన శుద్ధితో తెగుళ్ళు దూరం

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు మండలంలోని రేగడగూడూర్, వేల్పనూరు గ్రామాలలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారిణి స్వాతి రైతులతో సమావేశం నిర్వహించి సాగు లో రైతులు పాటించాల్సిన జాగ్రత్తపై పలు సూచనలు చేసారు. ఏఓ మాట్లాడుతూ రైతులు అందరు విత్తన శుద్ధి చేసుకోవడం వలన పంట వేసిన నెల రోజుల వరకు తెగుళ్లు, పురుగుల భారీ నుండి కాపాడుకోవచ్చని అన్నారు. ఎర పంటలు, కంచ పంటలు వేయడం వలన పురుగుల ఉధృతి తెలుసుకొని అవసరం మేరకు మందులు పిచికారి చేసుకో వాలని, అధిక ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియా నివారణకు చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాల్లో మలేరియా నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు మలేరియా ఆళ్లగడ్డ సబ్‌యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి తెలిపారు. మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా చాగలమర్రి పట్టణంలోని చెంచుకాలనీలో ఆల్ఫాస్పైరమ్ మందును పిచికారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంచుకాలనీ ప్రత్యేకా ధికారి, పశుసంవర్ధక శాఖ ఏడీ వరప్రసాదు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి అంజలి పర్యవేక్షించారు. అనంతరం కాలనీలో వైద్య సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూ పర్వైజర్ రామలింగారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మిడుతూరు: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ఓబులేసు తెలిపిన వివరాల మేరకు నందికొట్కూరు పట్టణం ఏబీఎమ్ పాలెం చెందిన బంగి నాగరాజు 39 నంద్యాలలో ఐ అండ్ పిఆర్ డిపార్ట్ మెంట్‌లో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా గురువారం ఉదయం తన ద్విచక్ర వాహ నంపై నంద్యాలకు బయలుదేరాడు. రోల్లపాడు మలుపు వద్ద అదుపు తప్పి ద్విచక్ర వాహనంపై నుండి కింద పడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మీదేవి ఉంది. తెలుసు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నంది కొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓబులేసు తెలిపారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర - పాములపాడు : సేంద్రియ వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని జూటూరు, తుమ్మలూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని రైతులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయం సేంద్రియ ఎరువులు తదితర వాటిపై అవగాహన కలిగి ఉండాలని కెమికల్ రసాయనం మందులను వాడకం తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జూన్ 21న జిల్లా అంతటా అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై గురువారం మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21 తేదీన అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 6:15 గంటలకు వెన్యూలో అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా చేసేందుకు మ్యాట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేశామని, ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ఎక్కడైనా ఏర్పాట్లు సరిగా చేయకపోతే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ,తహశీల్దార్ బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రంలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వేదికలు, ట్రైనర్లు, ఇంచార్జిలు తదితర వివరాలు అంద చేస్తామని, ఆ మేరకు వేదికల ట్రైనర్‌లు, ఇంచార్జిలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ఆయా వేదికల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలానికి ట్రైనర్లను రిజర్వులో ఉంచడం జరిగిందని, వారిని ఒక క్లస్టర్ పాయింట్‌లో ఉంచి, ఎక్కడైనా ట్రైనర్‌లు లేకపోతే వెంటనే వారిని పిలుచుకునేలా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. టెలి కాన్ఫరెన్స్‌లో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

నీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం : సీపీఐ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: జిల్లా పెండింగ్‌లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పాలక ప్రభుత్వాల ఘోరంగా వైఫల్యం చెందాయని, ఈ జిల్లా రైతాంగాన్ని మోసం చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆరోపించారు. అనంతరం ఎమ్మిగనూరు మండలంలోని మల్కాపురం గ్రామ సీపీఐ శాఖా మహాసభ నిర్వహించడం జరిగింది. శాఖ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఆర్డీఎస్ కుడి కాలువ, గుండ్రేవుల, వేదావతి, గురు రాఘవేంద్ర ప్రాజెక్టు నిర్మాణానికి పాలక ప్రభుత్వాలు నిధులు కేటాయించకుండా ఈ ప్రాంతంలో ఉన్న రైతులను మోసం చేస్తూ, వలసలు నివారించడంలో పూర్తీ వైఫల్యం చెందారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ జిల్లాకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, అధికారంలోకొస్తే వేదవతి ప్రాజెక్ట్, గుండ్రేవుల ప్రాజెక్ట్, ఆర్డీఎస్ కుడికల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేస్తామని వాగ్దానం చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరిలో రాష్ట్ర పూర్తి స్థాయి బడ్జెట్లో ప్రవేశపెట్టి, ఈ జిల్లా ప్రాజెక్టుల అభివృద్ధికి, పూర్తి చేయడానికి కనీసం ఒక్క రూపాయ కేటాయించక పోవడం జిల్లా రైతాంగాన్ని నయవంచన గురించడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పశ్చిమ ప్రాంతం పెద్ద ఎత్తున కరువు కాటకాలకు, నిలయంగా ఉండి రైతంగ ఆత్మహత్యలు, నిత్యం వలసలు పెరిగి పెట్రేగిపోతున్నాయని, వీటిని అరికట్టాల్సిన పాలక ప్రభుత్వాలు ఓట్లు వేయించుకునే ముందు ప్రజలకు వాగ్దానాలతో నెత్తిమీద చేతులు పెట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత మోసగించడం తప్ప మరొకటి కాదని వారు తెలిపారు. అనంతరం మల్కాపురం నూతన శాఖ కార్యదర్శి నాగేంద్ర, సహాయ కార్యదర్శి ఆంజనేయని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న, భాస్కర్ యాదవ్, మండల సహాయ కార్యదర్శి రాజీవ్, సీనియర్ నాయకులు బజారి, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫీజుల మాఫియాకు అడ్డుకట్టు వేయాలని అడిగితే దాడులా..?

విశాలాంధ్ర ఎమ్మిగనూరు: రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడి అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో శ్రీ చైతన్య కళాశాల వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని రాష్ట్రవ్యాప్తంగా శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టాలని కోరుతూ పట్టణంలో ధర్నా చేశారు. స్థానిక పట్టణ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్‌లో ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి విష్ణు, అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్య మాఫియా ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం అరికట్టాలని విజయవాడ పట్టణంలో శాంతి యుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ పైన పోలీసులు దాడి చేయడానికి ఖండించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సమీర్, ఆజి బాబు, భార్గవ్, గిరి, సురేష్, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారులి

విశాలాంధ్ర- పత్తికొండ: శ్రీ చైతన్య విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, శివలు డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు. వారు మాట్లా దుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి వినోద్, ఏఐవైఎఫ్ నాయకులు అల్తాఫ్, పెద్దయ్య, నజీర్, మోహన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని క్రైం : రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడి అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో శ్రీ చైతన్య కళాశాల ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేసి, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దస్తగిరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కోశాధికారిశేఖర్, డివిజన్ నాయకులు మోహన్, శివ, వీరేష్, వినయ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు: విజయవాడ నగరంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ఎదుట ఫీజుల దోపిడీ వ్యతిరేకంగా ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేయడం అమానుషమని, పోలీసుల వైఖరి సరైంది కాదని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఖండించారు. ఈ మేరకు గురువారం శ్రీ చైతన్య విద్యాసంస్థల దోపిడీ పట్ల నిరసన కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర నాయకత్వంపై పోలీసుల దాడిని ఖండిస్తూ కోడుమూరు పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ కోడుమూరు మండల అధ్యక్ష, కార్యదర్శి వీరేంద్ర, అల్తాఫ్ బాషా,నాయకులు అశోక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 24 లక్షల 19 వేల రూపాయల విలువైన చెక్కులను గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్యాలకు గురైన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరంలాంటిది అన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం అందుతుందని తెలిపారు.

యోగాతో మనోనిగ్రహాన్ని సాధించొచ్చు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : యోగాతో మానోనిగ్రహాన్ని సాధించవచ్చని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ ఆచార్య వెంకట బసవరావు సూచించారు. యోగాంధ్ర -2025 కార్యక్రమాల్లో భాగంగా రాయలసీమ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీవద్ద జరిగిన మూడవరోజు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్కుమార్ నాయుడు, రీసర్చ్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య సి.విశ్వనాథరెడ్డి, వర్క్షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.కవిత, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.శివకిషోర్ ఆయాశాఖల అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ చాలా విలువైనది : డీఎస్పీ

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : బాల, బాలికలకు విద్యార్థి దశ చాలా విలువైనదని ఎమ్మిగనూరు డిఎస్పి సురేంద్రబాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని హాల్వి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పి సురేంద్రబాబు విద్యార్థులతో కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశ గ్రహించే శక్తిని కలిగి ఉంటుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిఐ అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో ప్రతి తల్లి ఖాతాలో డబ్బులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కూటమి ప్రభుత్వంలో ప్రతి తల్లి ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ హనుమంతు అన్నారు. గురువారం పెద్దకడబూరు గ్రామంలోని ప్రాథమిక ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఈరేష్ ఆధ్వర్యంలో విద్యాకమిటి చైర్మన్ హనుమంతు, డీలర్ పెద్ద హనుమంతు, చెక్క లక్ష్మన్న, నరసింహులు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడి అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో శ్రీ చైతన్య కళాశాల వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని కర్నూలు నగరంలో ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డి.సోమన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్య మాఫియా ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం అరికట్టాలని విజయవాడ పట్టణంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్‌పై పోలీసులు దాడి చేయడాన్ని ఖండించారు. విద్యార్థి నాయకుల పైన దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల దోపిడీ అరికట్టమని అడిగితే విద్యార్థి నాయకుల పైన దాడులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్య మాఫియా అరికట్టాలని విద్యాదోపిడి ఆపాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులపై దాడి చేసి, అరెస్టు చేయడం దారుణమని, దాడి చేసిన ఎస్ఐ శంకర్, కానిస్టేబుల్ వీరులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి సి.అశోక్, నగర నాయకులు అఖిల్ దేవా పవన్, నాని, సఫన్, కార్తీక్, హరి, లిఖిత్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పథకం అవినీతి సొమ్మును రికవరీ చేయాలి

విశాలాంధ్ర-గూడూరు: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన అవినీతి సొమ్మును త్వరితగతన రికవరీ చేయాలని పిడి వెంకటరమణయ్య మండల ఉపాధి హామీ పథకం అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీల్లో రూ.21 లక్షలు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం అధికారులకు వివరించారు. గత పది రోజులుగా క్షేత్రస్థాయిలో మండల వ్యాప్తంగా చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో జరిగిన బహిరంగ సమావేశంలో జిల్లా అధికారుల ముందు వెల్లడించారు. తొమ్మిది గ్రామ పంచాయతీలోని ఉపాధి హామీ పథకం పనుల్లో జరిగిన అవినీతి సొమ్మును త్వరగా రికవరీ చేయాలని జిల్లా అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం మేనేజర్ మేఘనాథ్ సునీల్, డివిఓ లోకేశ్వర్, ఏపీడి అలిపీరాన్, ఏవివో ఆదినారాయణ, ఏపీఓ హసీనా, రామేశ్వరమ్మ, ఆయా గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పురుగుమందులు అందించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: ఫర్టిలైజర్ దుకాణాలు యజమానులు రైతులకు నాణ్యమైన ఎరువులను పురుగు మందులను అందించాలని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో శ్రీలక్ష్మి పెస్టిసైడ్స్, మణికంఠ ట్రేడర్స్ అదేవిధంగా గుండ్రేవుల గ్రామంలోని శ్రీనివాస ట్రేడర్స్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ షాపులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించడం జరిగినది. అనంతరం వ్యవసాయ అధికారి డీలర్లతో మాట్లాడుతూ నాణ్యమైన ఎరువు, పురుగు మందులను రైతులకు అందించాలని తెలిపారు. నకిలీ పురుగుమందులు ఎవరైనా విక్రయించినట్లయితే అలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపారు.

భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధే

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీయేనని మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు అభిప్రాయ పడ్డారు. ఇటీవల కేంద్రంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తెరచాపలేని నావ లాంటిదని, సముద్రంలో తెర చాప లేకుండా నావ ఎలా ప్రయాణిస్తుందో ఈ ప్రభుత్వం అలా కొన సాగుతుందని, ఏ క్షణాన కూలుతుందో ఎవరికి తెలియదని ఆయన ఎద్దేవా చేశారు. గురువారం రాహుల్ గాంధీ బర్త్ డే సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహెూదా, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ రాహుల్ గాంధీ తోనే సాధ్యమని, 2004, 2009 రెండు పర్యాయాలు అంది వచ్చిన ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబు రావు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి సెల్ చైర్మన్ ఎజాజ్ అహ్మద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్.ప్రమీల పాల్గొన్నారు.

తక్షణమే కార్యాలయంను ఎల్లెల్సీలో కలపాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ఖాళీ కుర్చీలకు అడ్డాగా మారి, అధికారులు లేని ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న గురురాఘవేంద్ర ప్రాజెక్ట్ కార్యాలయంను తక్షణమే కార్యాలయంను ఎల్లెల్సీలో కలపాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డంనారాయణ రెడ్డి అన్నారు. గురువారం గురురాఘవేంద్ర ప్రాజెక్ట్ మరమ్మత్తుల పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మిగనూరులో గురురాఘవేంద్ర ప్రాజెక్ట్ కార్యాలయం ముందు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డంనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదలు చేస్తూ, కార్యాలయంలో అధికారులు ఎవరు లేకపోవడంతో ఖాళీ కుర్చీకే వినతిపత్రం అందజేశారు.

ఆర్డీటీని సంరక్షించుకుందాం

విశాలాంధ్ర - ఆస్పరి : రెండు తెలుగు రాష్ట్రాల్లో పేదల అభ్యున్నతికి ఐదు దశాబ్దాలకు పైగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఎఫ్‌సిఆర్ఏను సంరక్షించుకుందామని ఆదర్శ వికలాంగుల మండల సమైక్య సభ్యులు యల్లప్ప, వీరేంద్ర, వీరేష్, వీరశేఖర్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆర్డిటి పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో ఆదర్శ వికలాంగుల మండల సమైక్య సభ్యులు, వివిధ గ్రామాల సమైక్య సభ్యుల ఆధ్వర్యంలో బస్టాండ్ అంబేడ్కర్ సర్కిల్ మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తహసీల్దార్ రామేశ్వర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ వికలాంగుల మండల సమాఖ్య సభ్యులు లక్ష్మన్న, రాము, రామాంజనేయులు, విజయ లక్ష్మి, ఎర్రమ్మ, సమైక్య మహిళా సభ్యులు పాల్గొన్నారు.

సర్వర్ సమస్యలతో అవస్థలు

విశాలాంధ్ర - మంత్రాలయం: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని సచివాలయం-3లో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సచివాలయాలలో సర్వర్ సమస్యలతో ప్రజలు తీవ్ర స్థాయిలో అవస్థలు పడుతున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి.విజయభాస్కర్ యాదవ్ అన్నారు. వినతులతో కూడిన వినతి పత్రాన్ని ఆయన తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ కార్డు ఈకేవైసీ ఇంటి స్థలాలు నమోదు చేయడంలో సర్వర్ బిజీ పేరుతో సాగు చెప్తున్నారని వారన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

సర్పంచ్‌లకు ఇచ్చే గౌరవం ఇదేనా : డీహెచ్‌పీఎస్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ధానాపురం గ్రామ సర్పంచ్ ఎస్సీ అని రాజశేఖరును వేదికపై పిలవకుండా అవమానించిన, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై, టిడిపి మహిళా రాష్ట్ర నాయకురాలు గుడిసే కృష్ణమ్మపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి సీ మహేష్‌లు డిమాండ్ చేశారు. గురు వారం కలెక్టరేట్ ఎదుట డిహెచ్‌పీఎస్ జిల్లా రామచంద్ర అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఎస్.మునెప్ప, సి.మహేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని మండలం ధానాపురం గ్రామంలో సోమవారం జరిగిన సమావేశంలో గ్రామ సర్పంచ్ రాజశేఖరును వేదిక పైకి పిలవగానే టీడీపీ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు గుడిసే కృష్ణమ్మ ఆయన ఎస్సీ అని చెప్తే ఆదోని ఎమ్మెల్యే నువ్వు క్రిస్టియన్ అని అడిగి వేదికపై రాకుండా చేశారని వారన్నారు. గుడి కట్ట దగ్గర వారి కాళ్ళ దగ్గరనే ఎస్సీ గ్రామ సర్పంచ్ అయినా రాజశేఖర్ పెట్టుకుని మీటింగ్ జరిపించారన్నారు. సర్పంచ్ ను కులం పేరుతో అవమానించడం దారుణమన్నారు. సర్పంచ్ రాజ శేఖరును కులం పేరుతో అగౌరవ పరచి అవమానించిన ఆదోని ఎమ్మెల్యే, పార్థసారథి పైన గుడిసె కృష్ణం పైన ఎస్సీ.ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహకార దర్శి జి.చంద్రశేఖర్, డిహెచ్‌పీఎస్ నగర కార్యదర్శి కుమార్ రాజా జిల్లా ఉపాధ్యక్షులు బీసన్న, అశోక్, నల్లన్న, జిల్లా కోశాధికారి సి.కుమార్, ఏసన్న, రమేష్, మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పత్తికొండ: ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకు రాలు గుడిసే కృష్ణమ్మలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.గురుదాస్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి నాయకులు ఆదోని మండలం ధానాపురంలో సంబరాలు జరుపుకుంటూ గ్రామ నడివీధిలో గుడి దగ్గర దళిత సర్పంచ్ అయిన చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే సమక్షంలోనే కులం పేరుతో అవమాన పరచడం సిగ్గుచేటు అన్నారు. డీహెచ్‌పీఎస్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రంగన్న, రామాంజనేయులు, నాయకులు రాజప్ప, పరశురాముడు, ఉచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఆక్రమ బియ్యం దందా

విశాలాంధ్ర -ఆదోని : కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో రకరకాల దందాలు కొనసాగిస్తున్నారని అక్రమ దందాలకు పాల్పడిన వారిని క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ, మండల కార్యదర్శిలు సుదర్శన్, కల్లుబావిరాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబీ నాగరాజు, భీమేష్, రైతు సంఘం నాయకులు బసాపురం గోపాల్, మదిరి ఎల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొత్తూరు గంగన్నలు గురువారం సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. అజయ్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆదోనిలో అక్రమార్కులు ఆరు తేరీ పోయారని, కొత్త కొత్త విధానాలతో అక్రమాలు చేసి అందరిని ఆశ్చర్యపరుస్తున్నారని ఆధార మార్పులతో రిజిస్ట్రేషన్ చేయడం, చనిపోయిన వ్యక్తి భూములను కొట్టివేయడం, రాత్రికి రాత్రి పేదల బియ్యాన్ని మాయ చేయడం, అన్నీ తెలిసినా తెలియనట్లుగా ఆదోని ఎమ్మెల్యే మౌనంగా ఉండి నటించడం చూస్తుంటే ప్రజల చెవుల్లో పూలు పెడుతున్నట్లు విమర్శించారు. ఈ అవినీతి అక్రమాలకు పాల్పడినటువంటి పౌరసరాఫరా శాఖకు సంబంధించిన అధికారులపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ తరపున డిమాండ్ చేశారు.

ఆదోని పురపాలక సంఘం

బహిరంగ వేలం నోటీసు

ఆర్.సి. నెం. 807/ఎ1/2018 తేది: 16.06.2025

ఆదోని పురపాలక సంఘ యాజమాన్యంలోని 25 సంవత్సరాల లీజు కాలం పూర్తి చేసుకొన్న షాపు రూములకు లీజులను రద్దు పరుస్తూ నూతనంగా 3 సంవత్సరాల పాటు లీజుకు ఇచ్చుటకు గాను తేది: 26.06.2025న 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడును. వేలంలో పాల్గొనుటకై చెల్లించవలసిన ధరావతు సాల్వెన్సీ విలువ మరియు రిజర్వేషన్ కేటగిరి క్రింద తెలిపిన విధంగా ఉండును. వేలంలో పాల్గొనదలచిన వారు 2025వ సంవత్సరములో జారీ చేయబడిన బిసి, ఎస్సి ఎస్టి మరియు పిహెచ్‌సి (రిజర్వ్‌డ్ కేటగిరి షాపు రూముల విషయములో) కుల ధృవీకరణ పత్రాలతో పాల్గొనవలెను. ఆదోని మునిసిపాలిటీ పరిధిలోని స్థిరాస్తులపై సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను హాజరుపరచవలసి యుండును. ఇతర వివరాల కొరకు పురపాలక సంఘ కార్యాలయంలోని రెవిన్యూ విభాగం నందు పొందవచ్చును.

వ. నెం.	లోకాలిటీ	బహిరంగ వేలం ద్వారా లీజుకివ్వబడు షాపు రూము నెంబర్లు మరియు కేటగిరి	చెల్లించవలసిన ధరావతు సొమ్ము రూ.	దాఖలు పరచవలసిన సాల్వెన్సీ విలువ రూ.
1	రైల్వే స్టేషన్ రోడ్డు, గ్రౌండ్ ఫ్లోర్ షాపులు	షాపు నెం.2 మరియు 9 - ఎస్‌సి కేటగిరి రిజర్వు చేయబడినది. షాపు నెం.4 - బిసి నాయీ బ్రాహ్మణ వారికి రిజర్వు చేయబడినది. షాపు నెం.8 - పిహెచ్‌సి దివ్యాంగులు వారికి రిజర్వు చేయబడినది. షాపు నెం.10 - ఎస్‌టి కేటగిరి వారికి రిజర్వు చేయబడినది. షాపు నెం.15 - బిసి రజక వారికి రిజర్వు చేయబడినది. షాపు నెం.1, 3, 5, 12, 16, 17, 18, 19, 20 -జనరల్ కేటగిరి (మొత్తం 15 షాపు రూములు)		
2	ద్వారకా సినిమా టాకీస్ ఎదురుగా	షాపు నెం.6 - ఎస్‌సి కేటగిరి వారికి రిజర్వు చేయబడినది. షాపు నెం.7 - జనరల్ కేటగిరి (మొత్తం 2 షాపు రూములు)		
3	సంతపేట బాయ్స్ స్కూలు షాపింగ్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ షాప్స్	షాపు నెం.5 మరియు 10 - ఎస్‌సి కేటగిరి వారికి రిజర్వు చేయబడినది. షాపు నెం.8 - ఎస్‌టి కేటగిరి రిజర్వు చేయబడినది. షాపు నెం.1, 2, 3, 4, 6, 7, 9 - జనరల్ కేటగిరి (మొత్తం 10 షాపు రూములు)	₹ 2,00,000/-	₹ 1,00,000/-
4	ఇబ్రాస్‌వెల్, పి.ఎస్. రోడ్డు షాపులు	షాపు నెం.6 - ఎస్‌సి కేటగిరి వారికి రిజర్వు చేయబడినది. షాపు నెం.1, 2, 3, 4, 5 - జనరల్ కేటగిరి (మొత్తం 6 షాపు రూములు)		
5	హెచ్.బి చౌల్ట్రీ, జి.హెచ్. రోడ్డు షాపులు	షాపు నెం.1, 2, 7, 8 - జనరల్ కేటగిరి (మొత్తం 4 షాపు రూములు)		
6	ఆదోని మునిసిపల్ ఆఫీసు ఎదురుగా, గ్రౌండ్ ఫ్లోర్ షాపులు	షాపు నెం.15, 20 - జనరల్ కేటగిరి (మొత్తం 2 షాపు రూములు)		
		మొత్తం షాపులు: 39		

సం/- కమిషనర్, ఆదోని పురపాలక సంఘము.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 20, జూన్ 2025

తల్లికి వందనంతో తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా గోస్పాడు మండలం జూలేపల్లి గ్రామం నందు థాంక్యూ సీఎం సార్ అంటూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం తల్లి అకౌంట్లో పడిన 13 వేల రూపాయల డబ్బులను తల్లిదండ్రులకు స్వయంగా ఫిరోజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్న ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ఎన్ఎండి ఫిరోజ్ వెల్లడించారు. అనంతరం జూలేపల్లె గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ చదివే విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర బ్యాగ్ లను అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సలిపెల ఓబుల్ రెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి యోగా శిక్షకులను కూడా కేటాయింపు చేయాలన్నారు. యోగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు సంబంధిత కార్యాలయపు సిబ్బంది అందరూ కూడా యోగ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. యోగా శిక్షణా ఇచ్చిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాల విద్యార్థులందరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని డిఈఓ, డివిఈఓలను కలెక్టర్ ఆదేశించారు. టేక్కే మార్కెట్ యార్డులో 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన చేయాలని నంద్యాల ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ట్రయల్స్ రన్ నిర్వహించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం వెన్యూ రిజిస్ట్రేషన్స్, పూరైన ట్రైనింగ్స్, ఏర్పాటు చేస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆర్డీటీ సంస్థను కాపాడుకుందాం

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : పేదల పెన్నిధి, పేదల ఆపాద్భాంధవుడైన ఆర్డిటి సంస్థను అందరం కలిసి కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు పక్క గృహాల నిర్మాణం, మంచినీటి సౌకర్యం, విద్య వైద్యం సదుపాయాలను అందించి నేనున్నానని పేద ప్రజలకు ముఖ్యంగా బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని రైతు సంఘం నాయకులు విజయ్ కుమార్, పాల్ దినాకర్, నాగరాజు, ముఖేష్, ఆనంద్, జై భీమ్ నాయకులు అవతారంలో అన్నారు. ఆర్డిటి సంస్థ ఎఫ్సిఆర్ను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం విచారకరమన్నారు. ఆర్డిటి సంస్థ ద్వారా పేద ప్రజలకు ఎన్నో సేవలను అందించడం జరిగిందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రజనీకాంత్ అందజేశారు.

వొకేషనల్ కళాశాలలో యోగాంధ్ర

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో రాబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగాంధ్ర - ఆరోగ్యాంధ్ర సాధన దిశగా యోగాసనాల పట్ల అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగా గురూజి ఇల్లూరు వెంకట శెట్టి ప్రసంగిస్తూ బుద్ధి, మనస్సు, శరీరంపై ఏకాగ్రత సాధించడం కోసం యోగా ఉపయోగ పడుతుందన్నారు. లెక్చరర్స్ రామకృష్ణ, జబీన్ అక్తర్, పార్థసారథి పటేల్, సోమేష్, సుజాత, లక్ష్మి, ఉల్గోజి రావు, శ్రీధర్, బాల శంకర్ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్థసారథిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్డిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్డిపిఐ, నంద్యాల అసెంబ్లీ నాయకులు నంద్యాల పట్టణ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీ నాయకులు రిజ్వాన్ అలం మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ ఆదోనిలో జరిగిన ఒక కార్యక్రమంలో గ్రామ సర్పంచును అవమానించే విధంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి కులం గురించి వాకబు చేసి ఆయనను స్టేజి పైకి రాకుండా కిందినే నిలబెట్టి మాట్లాడించడం జరిగిందని, ఇది కుల దురహంకారానికి నిదర్శనమని, ఈ ఆధునిక యుగంలో, ఇలాంటి కుల ప్రాతిపదికన మనుషులను స్థానం ఇచ్చే సంస్కృతి బిజెపి, ఆర్ఎస్ఎస్ కు చెందినదని, దీనిపై కఠినంగా వ్యవహరించాలని కోరుతూ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజిద్ ఖాన్, ఎజాస్ హుసేన్, కరీముల్లా, సుల్తాన్, సోహెల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారత్ సంకల్ప యాత్రలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పాల్గొన్నారు. నంద్యాల అసెంబ్లీ పాండురంగాపురం గ్రామంలో భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడ ఇంచార్జ్ వికసిత్తు భరత్, కన్వీనర్ ఖాదర్బాదర నరసింహారావు, నంద్యాల రూరల్ అధ్యక్షుడు గురుబ్రహ్మాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కిరణ్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, ఎర్రమల బాలముని, చల్ల మధు బ్రహ్మారెడ్డి మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతులకు జొన్నల బ్యాగులు అప్పగింత

విశాలాంధ్ర- చిప్పగిరి: మండల కేంద్రమైన చిప్పగిరిలోనే శ్రీ లక్ష్మీనరసింహ వేర్హౌస్ గోడౌన్ నందు రైతులు నిలువ ఉంచుకున్న జొన్నల బ్యాగులను గురువారము సంబంధిత రైతులకు అధికారులు అప్పగించారు. గత సంవత్సరం రైతుల సాగు చేసిన పంటలు జొన్నలు, పప్పు సెనగ విత్తనాలను చిప్పగిరిలోనే శ్రీ లక్ష్మీనరసింహ వేర్హౌస్ గోడౌన్లో విత్తన బ్యాగులను రైతులు నిలువ ఉంచుకోవడం జరిగింది. గోడౌన్ యజమానులు రైతుల నిలువ ఉంచిన జొన్నల బ్యాగులపై రుణాలు పొందారనే నెపంతో బ్యాంకు అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయడంతో రైతులు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఆలూరు జుడిసిఎల్ మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించారు. వేర్హౌస్ గోడౌన్లో నిల్వ ఉన్న 568 జొన్నల బ్యాగులను సంబంధిత రైతులకు అప్పగించాలని చిప్పగిరి పోలీస్ వారికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం ఆలూరు సీఐ రవి శంకర్ రెడ్డి, చిప్పగిరి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, చిప్పగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రమీల, రెవెన్యూ కార్యదర్శులు ఆంజనేయులు, గోవిందప్ప సమక్షంలో 17 మంది రైతులకు జొన్నల బ్యాగులు, పప్పు సెనగ విత్తనాల బ్యాగులను అప్పగించడం జరిగింది.

విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

విశాలాంధ్ర - నంద్యాల : సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని బేతంచెర్లలోని ఆర్ అండ్ బీ అతిథి గృహములలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ మాట్లాడుతూ విద్యాసంస్థలను అంగళ్లుగా మార్చి వ్యాపారం నిర్వహిస్తుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక వసతులు, అర్హులైన ఉపాధ్యాయులు లేకుండానే నిర్వహిస్తుంటే అధికారులలో కనీస స్పందన కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లకృష్ణ, మధు, విజయ్, సమీర్, ఖదీర్ తిరుపాలు, మున్నా, మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: క్రీడలను ఆడడం ద్వారా మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీనియర్ న్యాయవాది దాశెట్టి శ్రీనివాసులు ఉద్బోధించారు. తమకు నచ్చిన క్రీడల్లో ప్రవేశం పొంది పతకాలు సాధించే వారికి ఉద్యోగాలలో ప్రభుత్వం రెండు నుండి మూడు శాతానికి పెంచుతూ స్పోర్ట్స్ కోటాను ప్రకటించింది. గురువారం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన అంతర్ పాఠశాలల షూటింగ్ బాల్, కబడ్డీ పోటీలను ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను వృత్తిగా నమ్ముకునే వారికి భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈనెల 23న జరిగే ఒలంపిక్ రన్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, హ్యాండ్ బాగ్ సంఘం రాష్ట్ర కోశాధికారి రుద్రా రెడ్డి, షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు లోకేష్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి : కేవీపీఎస్

విశాలాంధ్ర - కౌతాళం : దళిత సర్పంచ్ను అవమానించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ నాయకులు గుడిసే కృష్ణమ్మలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన కౌతాళంలో ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. సందర్భంగా కెవిపిఎస్ నాయకులు చిన్న మారయ్య, వీరేష్, దళిత సంఘం నాయకులు అవతారం, పాల్ దినకర్, రైతు సంఘం నాయకులు మల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఈరన్న సంయుక్తంగా మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 ఏళ్లు గడుస్తున్నా దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగ అమలు అవుతున్న నేటికీ దళితులను అంటరాని వారిగా భావించడం నేతలకు తగదన్నారు. వీరిద్దరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

అధిక ఫీజులను అరికట్టాలి

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను అరికట్టాలని జై భీమ్ యువత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఆవుల సోమన్న డిమాండ్ చేశారు. గురువారం జై భీమ్ శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ-1 తిమ్మారెడ్డి, ఎంఈఓ-2 రమేష్లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పత్తికొండ మండలంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులను వసూలు చేస్తూ, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, కల్చరల్ యాక్టివిటీస్ వంటి రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువత సభ్యులు హాజీ, సంతోష్, రాజు, గోవింద్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత సేవా కొరకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందినటువంటి పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ ఉరుకుంద నరసింహ స్వామి రాబోయే నెలలో శ్రావణ మాస ఉత్సవాలలో ఉచిత సేవా కొరకు ఆసక్తిగల భక్తులు దరఖాస్తు చేసుకుని, స్వామివారి సేవలో పాలుపంచుకొనుటకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని స్వామి వారిపై భక్తి గల భక్తుల ద్వారా ఉచిత సేవ కొరకు స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటూ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల భక్తులు తమ వివరములతో కూడిన బయోడేటా, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్లను జూలై 10, 2025 లోపల 9550593339 నెంబర్కు వాట్సాప్ ద్వారా, కార్యనిర్మాణాధికారి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, ఉరుకుంద గ్రామం,కౌతాళం మండలం కర్నూలు జిల్లా', చిరునామాకు పోస్ట్ ద్వారా మీ వివరాలను పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, ప్రధాన అర్చకులు వీరప్ప స్వామి, ఉప ప్రధాన అర్చకులు మహాదేవప్ప స్వామి, పాల్గొన్నారు.

ఆర్డీటీ సంస్థ కొనసాగించండి

విశాలాంధ్ర - హొళగుంద: ఆర్డిటి సంస్థను కొనసాగించాలంటూ గురువారం తహసీల్దార్ నిజాముద్దీన్కు సిడిసి సభ్యులు గోవర్ధన్, భాస్కర్, తిమ్మ, వీరేష్, మహిళలు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిడిసి సభ్యులు భాస్కర్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని కొనియాడారు. ఆర్డిటి సెట్ ద్వారా పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు ఉచితంగ చదివించారని అన్నారు. ఒకటో తరగతి నుండి పదో తరగతి విద్యార్థులకు ప్రతినెల రూ.700 స్కాలర్షిప్ అందించారని వితంతు మహిళలకు, ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులు నెలసరిగా ఇచ్చారని అన్నారు. మండలంలో 16 సంవత్సరాలో ఆర్డిటి సంస్థ దాదాపు 500 ఇళ్లను నిర్మించి ఇచ్చిందని, విద్యార్థులఉన్నత చదువులకు నిధులను విడుదల చేశారన్నారు. పేద రైతులకు భూ అభివృద్ధి చేసి పంటలు పండడానికి అనుకూలం చేశారని, దీని వల్ల రైతు కుటుంబాలు ఎన్నో బాగుపడ్డాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుని ఆర్డిటి సంస్థను కొనసాగిస్తే మండల అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. ఎఫ్సిఆర్ఏ చట్టంపై ఉన్న ఆంక్షలు వెంటనే కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిడిసి సభ్యులు గంగ, బసవ, గోవిందు, గంగన్న, మారుతి, శివ శరణ, బుజ్జమ్మ, ఉల్లిగమ్మ, ఈరమ్మ, గంగమ్మ, మరి గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫారెన్ నిధులను రెన్యూవల్ చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ఆర్డీటీకి అవసరమైన ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ అనుమతులను కేంద్రం రెన్యూవల్ చేయాలని ఆర్డీటీ సంస్థ గ్రామ లీడర్లు అళ్లప్ప, ఆనందు, దేవపుత్ర డిమాండ్ చేశారు. గురువారం ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమలో ఆర్డీటీ సంస్థ పేదలకు వరం లాంటిదన్నారు. ఆటువంటి సంస్థకు కష్టాలు ఎదుర్కొంటుందని తెలిపారు. ఆర్డీటీ సంస్థ ప్రధానంగా తాండా, వెనుక బడిన వర్గాలకు, ముఖ్యంగా ఎస్సీ గ్రామాలను, బీసీ సామాజిక వర్గాల ఇళ్లులేని నిరుపేదలను గుర్తించి వారికి ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మండలంలో దాదాపు 570 ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. పిల్లలకు ఉచితంగా బట్టలు, పలకాలు, పన్నులు, పెన్సిల్ తదితర వాటిని ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాంటి సంస్థకు కేంద్రం అనుమతులు ఇవ్వక పోవడం దారుణమని, దీంతో పేదలకు సేవలు నిలిచిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం

చేశారు. కావున ఆర్డీటీని కాపాడుకునేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసి రావాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ సంస్థ గ్రామ లీడర్లు ఏసంతప్ప, శాంతప్ప, ప్రతాప్, మహిళా లీడర్లు మాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూములను పరిరక్షించండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో విఙ్ఞేశ్వర స్వామికి సంబంధించిన భూమిని కొందరు అన్యక్రాంతం చేయాలని చూస్తున్నారని. వాటిని పరిరక్షించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు రామయ్య రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొణిదెల గ్రామంలో విఙ్ఞేశ్వర స్వామికి సంబంధించిన ఆరున్నర ఎకరాల భూమిని ఎండోమెంట్ అధికారులు వేలంపాట నిర్వహించేందుకు గ్రామంలో దండోర వేయించడం జరిగిందని, ఎండోమెంట్ అధికారులు కొందరి రాజకీయ నాయకులకు భయపడి వేలంపాట నిర్వహించకుండా ఇప్పటికీ మూడుసార్లు వాయిదా వేయడం జరిగిందన్నారు. అంటే ఈ విఙ్ఞేశ్వర స్వామికి సంబంధించిన భూమిని కొందరు అన్యాక్రాంతం చేయాలని చూస్తున్నారని, గ్రామంలో మూడు సార్లు వేలంపాట ఉంటుందని దండోరా వేయించడంతో గ్రామ ప్రజలు ప్రతిసారి వేలంపాట పాడాలని, దేవాలయం దగ్గరికి వచ్చి వెనుదిరిగి పోవడం జరుగుతుందన్నారు. ఎండోమెంట్ అధికారులు ఎవరికీ భయపడి వేలంపాటను వాయి దాలు వేస్తున్నారో అర్థం కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు గ్రామంలోని విఙ్ఞేశ్వర స్వామి సంబందించిన భూమిని వేలంపాట నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిషోర్ కుమార్, జిల్లా బజరంగ్దళ్ కన్వీనర్ నాగిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు, విశ్వహిందూ పరిషత్ నందికొట్కూరు అధ్యక్షులు వెంకటేష్, ఆవుల్ రెడ్డి, చల్ల వెంకట్రెడ్డి, లక్ష్మిరెడ్డి, సంజీవరెడ్డి, సత్యం రెడ్డి, వంగాల ప్రతాప్ రెడ్డి, సతీష్ రెడ్డి, చిన్న శివన్న, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర సెక్రెటరీగా కాటసాని చంద్రశేఖర్ రెడ్డి ఎంపిక

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణానికి చెందిన టీడీపీ నాయకుడు కాటసాని చంద్రశేఖర్ రెడ్డిని టీడీపీ అధినాయకత్వం పార్టీ రాష్ట్ర సెక్రటరీగా కాటసాని చంద్రశేఖర్ రెడ్డి ఎంపిక చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. కాటసాని చంద్రశేఖర్ రెడ్డి స్వస్థలం అవుకు మండలం గుండ్ల సింగవరం. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు వైసిపిని వీడి టీడీపీలో చేరి, టిడిపి నాయకుడు బిసి జనార్ధన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశారు. ఈయనకు వైసిపి పార్టీ నాయకుడు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి సొంత సోదరుడు కాగా, జమ్మలమడుగు టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డికి పిల్లనిచ్చిన మామ అవుతారు.

క్షయ నిర్మూలనకు పాటుపడండి

విశాలాంధ్ర - చాగలమర్రి : టీబీ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా 202 నాటికల్లా క్షయవ్యాధి లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరం కలసి పాటు పడాలని జిల్లా అదనపు వైద్యాధికారిణి శారదాబాయి తెలిపారు. చికిత్స కార్యక్రమాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యసిబ్బంది స్థానికంగా అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 2వ తేదీ నుంచి టీబీ ముక్తి భారత్లో భాగంగా షుగర్ వ్యాధిగ్రస్తులు, తక్కువ బరువున్నవారు, ఆల్కాహాలు సేవించేవారు. 60ఏళ్లు పైబడిన వారు తప్పనిసరిగా టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. సంచార చికిత్స కేంద్రాల వద్ద తప్పనిసరిగా టీబీ పరీక్షలు నిర్వహించాలన్నారు.పట్టణంలో ఈనెలలో ఇప్పటి వరకు 2టీబీ కేసులు నమోదయ్యాయని, వారికి మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యులు అంజలి, సూపర్వైజర్ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

జుర్రేరు ఎత్తిపోతల ద్వారా నీరు విడుదల

విశాలాంధ్ర - బనగానపల్లె: దద్దనాల చెరువుకు ఎస్సార్ బీసీ కాలువ జుర్రేరు ఎత్తిపోతల పథకం ద్వారా అధికారులు గురువారం నాడు నీరు విడుదల చేయడం జరిగింది. దద్దనాల చెరువుకు నీరు చేరితే బనగానపల్లె పడమటి పల్లె 10 గ్రామాల్లో 1500 ఎకరాలకు సాగు, తాగునీరు బనగానపల్లె పట్టణానికి భూగర్భ జలాలు పెరిగి త్రాగునీరు సమృద్ధిగా లభిస్తుంది. కొన్ని నెలల క్రితం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మోటర్ల మరమ్మత్తుకు సొంత నిధులు వెచ్చించడం జరిగింది.

పార్టీలకు అతీతంగా పని చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల అభివృద్ధికి అధికారులు పార్టీలకతీతంగా పని చేయాలని ఎంపీపీ శ్రీవిద్య ఆదేశించారు. గురువారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన ఎంపీడీవో ప్రభావతి దేవి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా గత నెలలో మృతి చెందిన చిన్నతుంబలం ఎంపీటీసీ సభ్యులు బడెమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీవిద్య మాట్లాడుతూ మండల అభివృద్ధికి వివిధ శాఖల అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని హితవు పలికారు. మూడు నెలలకొసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. స సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారి నాగరాజు రావు మాట్లాడుతూ మండలంలోని వివిధ రెవిన్యూ సమస్యల అధికంగా ఉన్నా సర్వసభ్య సమావేశానికి తహసీల్దార్ హాజరు కాకపోడంపై అసహనం వ్యక్తం చేశారు. సభకు హాజరు కాని అధికారులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో ప్రభావతి దేవిని ఆదేశించారు. పెద్దకడబూరులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, పారిశుద్ధ్యం లోపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 21న జరిగే యోగా దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో నిర్వహించాలని ఆదేశించారు. మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఈఓఆర్డీ అడ్డుగోడ నిలవడంపై ఆయా గ్రామాల సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్, నాగరాజు, ఇస్మాయిల్ నిలదీశారు. గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీలకు నిధులు విడుదలైనా వాటిని ఖర్చు చేయకుండా ఈఓఆర్డీ అడుగడుగునా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. పంచాయతీలలో సొంత నిధులతో పనులు చేసినా బిల్లు పెట్టేందుకు ఇబ్బందులు పెట్టడం ఏమిటని ఈఓఆర్డీని ప్రశ్నించారు. సర్పంచులకు సమాచారం ఇవ్వకుండానే బ్లీచింగ్ పౌడర్ కు ఆర్డర్ ఎలా చేస్తారని ఈఓఆర్డీని నిలదీశారు. గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశించినా ఈఓఆర్డీ జయరాముడు బేఖాతరు చేశారని అన్నారు. ఈఓఆర్డీ సర్పంచులను ప్రజా ప్రతినిధులుగా గౌరవించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు ఇర్ఫాన్ దేశాయ్, ముత్తమ్మ, కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్ పటేల్, ఏఈలు ఖాదర్ బాషా, ఇరిగేషన్ శాఖ డీఈ రామాంజనేయులు, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీఓ చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పాల్గొన్నారు.